అభివృద్ధిని చూసి ఓర్వడం లేదు


చిన్నచింతకుంటలో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి


జడ్చర్లలో..


మిడ్జిల్‌లో..


మహమ్మదాబాద్‌లో..


బాలానగర్‌లో..


నవాబుపేటలో..


రాజాపూర్ చౌరస్తాలో ..

చిన్నచింతకుంట: రైతులను చిన్నచూపు చూస్తే సహించేదిలేదని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తు బుధవారం మండలకేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోంటే చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలన్నారు. ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోటరాము పాల్గొన్నారు.

జడ్చర్ల: బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ప్రధాన రహదారిపై కొద్దిసేపు బైఠాయించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

మిడ్జిల్: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం మండలకేంద్రంలో నాయకులు దహనం చేశారు. ఎంపీపీ సుదర్శన్ ,జెడ్పీటీసీ శశిరేఖా, నాయకులు పాండుయాదవ్, బాల్‌రెడ్డి, బాలు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు రైతులను నష్టం చేస్తాయని బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌లు తెలిపారు. మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. నాయకులు పాల్గొన్నారు.

నవాబుపేట: రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మండల అధ్యక్షుడు నర్సింహులు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సిములు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్, నాయకులు బాలయ్య, బాలునాయక్ పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, ఉన్నారు.

రాజాపూర్: బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొప్పెరిబచ్చిరెడ్డి, వైస్‌ఎంపీపీ సుశీల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం’


బాదేపల్లిలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొకుంట్లలో..


మూసాపేటలో..


దేవరకద్రలో..


సల్కర్‌పేట్‌లో..


హన్వాడలో..


మహమ్మదాబాద్‌లో..

జడ్చర్ల: టీపీసీసీ పిలుపు మేరకు బాదేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కిసాన్ ఖేత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: కోడూర్ సబ్ డివిజన్ సబ్ స్టేషన్ ఎదుట నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల అధ్యక్షుడు మల్లు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య పాల్గొన్నారు.

భూత్పూర్: రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించడం తగదని, పార్టీని ఎదుర్కొనే దమ్ములేకనే నిందలు వేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సాదిక్ ఉన్నారు.

దేవరకద్ర: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు.

మహమ్మదాబాద్: బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. బుధవారం పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని కొకుంట్ల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు తదిరులు పాల్గొన్నారు.

గండీడ్: మండల నాయకులు సల్కర్‌పేట్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. అధ్యక్షుడు నరసింహరావు ఎంపీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. గోవర్ధన్, విజయకుమార్, జానంపేట కృష్ణయ్య ఉన్నారు.

హన్వాడ: మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదవరెడ్డి, వెంకటయ్య, బొట్టుశ్రీను సబ్‌స్టేషన్ ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నూతన పెన్షన్ రద్దుపై నేడు సదస్సు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో జేఎఫ్‌ఆర్‌ఓపీఎస్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు రవికుమార్, వెంకటేష్, జానకిరామయ్యలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి, ఇన్సూరెన్స్ సంఘం రాష్ట్ర నాయకులు తిరుపతయ్యలు పాల్గొంటారని వివరించారు.

పోస్టర్ విడుదల

గండీడ్: పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి పేర్కొన్నారు. బుధవారం రథయాత్ర పోస్టరు ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గండీడ్: మండల టీఎస్‌సీపీఎస్‌ఈయూ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. బుధవారం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా బాబు, రాఘవేందర్‌లు, ప్రధానకార్యదర్శిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా శివకుమార్, రాము, కోశాధికారిగా సాధిక్ హుస్సేన్, కార్యదర్శిగా వెంకట్‌రాములు తదితరులను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మిడ్జిల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్యులు సునీల్‌కుమార్, లీలా, హెచ్‌ఎం రవికుమార్ పాల్గొన్నారు.

నకిలీ పాస్‌పుస్తకాలపై ఫిర్యాదు

మహమ్మదాబాద్: గాధిర్యాల్‌లోని కొన్ని సర్వేనంబర్లలో అక్రమంగా భూములు కలిగిన కొందరి పట్టాపాసుపుస్తకాలపై తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. కొన్నేళ్ల క్రితం భూమిలేని కొందరు రైతులకు అసైన్డ్ కమిటీ ద్వారా ప్రభుత్వ భూమిని కేటాయించి 70, 40, 56 సర్వేనంబర్లలో పట్టాపాసుపుస్తకాలను ఇచ్చారన్నారు. కానీ కొందరు అక్రమార్కులు ఇదే అదనుగా 2017లో నకిలీ పుస్తకాలను సిద్ధం చేయించుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. అర్హులైన రైతులను గుర్తించి, నకిలీలను తొలగించాలని తహసీల్దార్‌ను కోరారు. అర్హులకు నష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు కేఎం నారాయణ. జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రూ.50వేలు విరాళం

భూత్పూర్: హస్నాపూర్‌లో అంబేడ్కర్, పూలే విగ్రహాల ఏర్పాటుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ.50వేలు విరాళం ప్రకటించారు. మాజీ సర్పంచ్ కొండయ్య, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్యకు చెక్కును బుధవారం అందజేశారు. మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి సాదిక్, నాయకులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు

జడ్చర్ల టౌన్: సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎండీ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు జడ్చర్ల కార్మికులు తరలి వెళ్లారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్మికులు కృష్ణ, దేవమ్మ, నరసింహ్మా, ప్రకాష్, శివలీల తదితరులతో పాటు 75మంది ఉన్నారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

జడ్చర్ల: మండలపరిధిలోని పోలేపల్లి సెజ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆటోజాతా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఈనెల 14న జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు సంబంధించి ఈఎస్ఐ, పీఎఫ్, సెలవులు, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేసి చేశారు.

నేటి నుంచి ఉర్సు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదేషా బౌలి వద్ద హజ్రత్ బర్హానే బాద్‌షా రహెమతుల్లా అలైదర్గా 253వ ఉర్సు ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేసినట్లు దర్గా ముతవల్లి డాక్టర్ గయాజ్‌పాషా ఖాద్రీ హకం షర్ఫీ తెలిపారు. గురువారం గుస్లెషరీఫ్ (జలాభిషేకం), అనంతరం ఫైజానే అవులియా ధార్మిక సదస్సు (సెమినార్) ఉంటుందన్నారు. జామియ నిజామియాకు చెందిన మౌలానా సయ్యద్ అజీజుల్లా ఖాద్రీ సందేశం ఇస్తారని పేర్కొన్నారు. గంధోత్సవం, ఖవ్వాలి, జష్నే చిరాగా (దీపారాధన), కుల్‌హింద్ ముషాయిరా (ఆలిండియా కవి సమ్మేళనం), ఫాతేహా-ఖత్మే ఖురాన్ కార్యక్రమాలు ఉంటాయని, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు.

మొక్కలను సంరక్షించాలి

అడ్డాకుల: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎన్‌హెచ్‌ఏఐ డీజీఎం సరస్వతి పిలుపునిచ్చారు. శాఖాపూర్ శివారులోని వెస్టన్ ఆంధ్రా టోల్‌వేస్‌ను బుధవారం ఆమె సందర్శించారు. జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటారు. అంతకుముందు టోల్‌ప్లాజాలో అధికారులతో సమావేశమయ్యారు. రోడ్డు నిర్వాహణ, రహదారిపై ప్రమాదాల గురించి ఆరా తీశారు. ఎస్‌ఐ మాధవరెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ టీం లీడర్ పాష, ఇంజనీయర్ సుధీర్ సాహు, ప్రాజెక్టు హెడ్ దీపా మాడియా, వివిధ విభాగాల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

15న రాజకీయ ప్లీనరీ

జడ్చర్ల టౌన్: హైదరాబాద్‌లో ఈనెల 15న నిర్వహించనున్న బీసీల రాజకీయ ప్లీనరీని జయప్రదం చేద్దామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బాలవర్ధన్ గౌడ్, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా తరలిరావాలన్నారు. సీఎం కుర్చీయే ఎజెండాగా రాజకీయ ఉద్యమాన్ని మొదలుపెడతామన్నారు. విద్యార్థి, యువజనసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి


అడ్డాకులలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

అడ్డాకుల: తెలంగాణలో గ్రామాలకు కేంద్ర ప్రభుత్వ పారిశుద్ధ్య అవార్డులు వస్తున్నందుకు కారణమైన పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. అడ్డాకులలో పంచాయతీ కార్మికులు చేపట్టిన ధర్నాను బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. మూసాపేటలో కార్మికులకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావం ప్రకటించారు. జడ్చర్ల: మండలంలో ఏఐటీయూజీ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, సీఐటీయూ నాయకులు జంగయ్య, కృష్ణ, జనార్దన్, శేఖర్ పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సిములు తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం అధికారులకు వినతి సమర్పించారు.

దేవరకద్ర: గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు.

మిడ్జిల్: కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, సాయిలు, మల్లిఖార్జున్‌రెడ్డి, గౌస్, తదితరులు మద్దతు తెలిపారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు ఆయా సంఘాల నాయకులు మద్దతు పలికారు.

గండీడ్: పంచాయతీ కార్మికుల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహారావు అన్నారు. బుధవారం సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీలు బాలయ్య, వెంకట్‌రాంరెడ్డి, డైరెక్టర్ బాలస్వామి, ర్యాగరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు రక్షణ కల్పించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై అమానుషంగా దాడులు చేస్తున్నారని, వారికి రక్షణ కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కల్వరి ఎంబీ చైర్మన్ పాస్టర్ ఎస్.వరప్రసాద్ కోరారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 500 చర్చిలను, 10వేల ఇళ్లను ధ్వంసం చేసినట్లు వివరించారు. దాడులకు నిరసనగా ఈనెల 14న జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో శాంతియుతంగా మౌనప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి జిల్లాలోని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఎంబీసీ వైస్ చైర్మన్ బీఐ జాకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

అడ్డాకుల: పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లోన్ డిపార్ట్‌మెంట్ సీనియర్ మేనేజర్ పి.రజినికాంత్‌రెడ్డి 150 మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఇతర వస్తువులను ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. గ్రామ యువకులు ప్రతాప్‌రెడ్డి, వినోద్, నిరంజన్, భగవంతు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వరంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా సాగింది. జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను ఈ సందర్భంగా మూసివేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడారు. విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. నాయకులు రాజు, లక్ష్మణ్, మారుతి, పలువురు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్: మండలంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి చంటి, నవీన్, జుబైర్, నరేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: దేవరకద్రలో విద్యాసంస్థల బంద్ పాటించారు. వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు కార్యక్రమం నిర్వ హించారు. పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి శివకుమార్ మాట్లాడుతూ ఇప్పటికీ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇవ్వలేదన్నారు. నాయకులు నరేష్, రమేశ్, వెంకటేశ్, రాజ్‌కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

జడ్చర్ల: కావేరమ్మపేట డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో బుధవారం అస్సాంకి చెందిన ఓ యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది బాధితుడిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హియానాథ్(27)గా గుర్తించారు. అతడు మిత్రులతో విందు చేసుకున్న సమయంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. కాగా తమకు సమాచారం లేదని సీఐ రమేశ్‌బాబు తెలిపారు.

జీలుగతో నేలలు సారవంతం

గండీడ్: జీలుగతో భూములు సారవంతం కావడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తుందని మహబూబ్‌నగర్ ఏడీఏ వెంకటేశం పేర్కొన్నారు. బుధవారం గండీడ్, జక్లపల్లి, రంగారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. నాణ్యమైన పంటలు రావాలంటే జీవ రసాయన ఎరువుల వాడకం ఎంతో ముఖ్యమని అన్నారు. అదేవిధంగా రైతుబీమా, రైతుబంధు తదితర పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి భోజనం చేశారు. వ్యవసాయాధికారి ఫణీషా ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన దంపతులు

బాలానగర్: రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదండాపూర్‌కి చెందిన సతీష్‌గౌడ్ భార్య చంద్రకళతో కలిసి ద్విచక్రవాహనంపై షాద్‌నగర్‌కు బోనాల పండుగకు వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో కేతిరెడ్డిపల్లి శివారులో జాతీయరహదారిపై ఓ కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో అకస్మాత్తుగా వాహనాన్ని ఎడమవైపుగా తీసుకెళ్లి వారి బైక్ సైలెన్సర్‌కు తగిలించాడు. దీంతో వారు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. వారి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

వైభవంగా బోనాల వేడుక


చెన్నరెడ్డిపల్లిలో బోనాల ఊరేగింపు

నవాబుపేట: మండలంలోని రుద్రారం, చెన్నరెడ్డిపల్లి, ఇప్పటూర్, కిషన్‌గూడ గ్రామాల్లో బోనాల ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌లు లలితమ్మ, యాదయ్య, కృష్ణ, సత్యం పాల్గొన్నారు.

రాజాపూర్: దోండ్లపల్లి గ్రామంలో బుధవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవితో పాటు నాయకులు రంజిత్‌గౌడ్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: గుడ్డిమల్కాపూర్, వేపూర్ గ్రామాల్లో బుధవారం బోనాల వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందుల దుకాణాల్లో తనిఖీ

మహబూబ్‌నగర్ (వ్యవసాయం): జిల్లా కేంద్రంలోని క్రిమిసంహారక మందుల దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ సహాయ సంచాలకులు హైమావతి, ఏఓ ఇఫ్రత్ సుల్తానా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి డీలర్లు రైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని వారు సూచించారు. గడువు తీరిన పురుగు మందులు, అనుమతి లేని మందులు దుకాణాల్లో కనిపించినా.. విక్రయించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలని అన్నారు.

కోయిల్‌కొండ: మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. వ్యవసాయాధికారి రాంపాల్, నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలి


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గండీడ్: పల్లెలు అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెన్నాయిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సీసీరోడ్డు నిర్మాణం ప్రారంభించారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంపీడీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.